


# నవభూమి వరంగల్

అనుబంధం

23 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## సమస్యల పరిష్కారానికై

# పోరాటం






**తొర్రూరు, నవభూమి :** తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు తొర్రూరు లోని ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్నా, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓమ బిక్షపతి, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, జి. సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, వెంకట్ రెడ్డి, యాకన్న, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి, సంతోష్, నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులనే గెలిపించండి

## ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక

# మెజారిటీతో గెలిపించండి

◆ కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



**కాటారం,ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** కరీంనగర్,మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున బలపర్చిన అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం రోజున మండల కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆద్వర్యం లో శుక్రవారం,శనివారం రెండు రోజులుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండలం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో,కళాశాలలో తో పాటుగా ఓటర్ల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డి కి మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.మండలంలోని కాటారం,ధాన్వాడ,దేవరాం పల్లి,గంగారం,ధామెరకుంట, చింతకాని,కొత్తపల్లి, ఆంకుశాపూర్,గుమ్మల్లపల్లి, జాదురావుపేట,చిదినపల్లి,విలాసాగర్ తదితర గ్రామాలలో కలియ తిరుగుతుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తూ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మంథని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్,పసుల మొగిలి,చీమల రాజు, రమేష్ రెడ్డి,తెప్పల ప్రభాకర్ రెడ్డి,కోట రాజబాపు, ప్రశాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థిని గెలిపించండి

### ప్రచారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి





**కాటారం,ఫిబ్రవరి 22 నవభూమి** :ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, మెదక్,నిజామాబాద్ గ్రాడ్యుయేట్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్. అంజిరెడ్డి చిన్న మైల్ కి మీ మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతును బలపరు చండని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని గారెపల్లి, కాటారం లోని పలు పాఠశాల లో అలాగే పట్టభద్రుల ఇంటికెళ్లి ఉద్యోగులకు, నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్ లకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న పోరాటం గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ బండ మల్లారెడ్డి,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం,మండల పచ్చీస్ ప్రభారీలు మంత్రి సునీల్,బొంతల రవి, ఇంజపురి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

### ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్

**కాటారం,ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:**భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ నిర్వహించిన టెన్త్ టాలెంట్ టెస్ట్ శనివారం రోజున విజయవంతంగా ముగిసింది. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ టాలెంట్ టెస్ట్ లో భాగస్వామ్యులు అయ్యారు. ఎగ్జామ్ లో మొదటిసారి బోర్డ్ ఎగ్జామ్ వ్రాయ బోతున్న విద్యార్థులకు ఇది మంచి అనుభూతి వచ్చిందని,ముందుగానే టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థులు ఎగ్జామ్ వ్రాయడానికి ఎంతో నేర్చు కున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్,డివిజన్ కమిటీ కార్యదర్శి శ్రావణ్,కాటారం మండల కమిటీ అధ్యక్షుడు టి.సాగర్,మండల కార్యదర్శి రచన,మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





### ఎమ్మెల్సీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ

# అభ్యర్ధులనే గెలిపించండి

◆ మంథని నియోజక వర్గ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జి జనగామ రవికుమార్

**కాటారం,ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన మెదక్, అదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్న ముదిరాజ్ లను పట్టభద్రుల ఓటర్లు,టీచర్స్ ఓటర్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు బహుజన సమాజ్ పార్టీ కే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని శనివారం రోజున కాటారంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ ఓటర్ లను కోరారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి,పేద వర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడు,మేధావి,బహుజన బిడ్డ,తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగుల గొంతు,శాసన మండలిలో బలంగా వినిపించి ప్రభుత్వాన్నీ నిలదీసి నిరుద్యోగుల సమస్యల పరిస్కారంతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైన విద్యా విధానం కోసం,బడ్జెట్ కేటాయించేలా శాసన మండలిలో గళం వినిపించేందుకు నిరుద్యోగుల పక్షాన అండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్న ప్రసన్న హరికృష్ణ కే మీ మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారం చేస్తూ ఆస్తులు సంపాదించు కోడానికి కొందరు ఎమ్మెల్సీ గా కొందరు విద్యా సంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.వారు స్వార్థ ప్రయోజనాల పరమావధిగా భావించే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల లో ఓటు వేయుటకు అర్హత ఉన్న ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్టును శనివారం రోజున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బహుజన సమాజ్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



### నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుంటే

# తీవ్ర ఇబ్బందులు తప్పవు

◆ పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళల సంగతేమిటి..?

◆ శంతన్ రామరాజు ◆ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

◆ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

**మహబూబాబాద్ ,నవభూమి ,జిల్లా ప్రతినిధి :-** రైల్వే సార్లూ...నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుండానే మూడో లైన్ ఎట్లేస్తరని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అధికారులను ప్రశ్నించారు. మూడో లైన్ నిర్మాణంతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో వరంగల్ తరహాలో నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించాల్సి ఉంది. కానీ ఇందుకు భిన్నంగా పనులు జరుగుతున్నాయని తెలుసుకున్న శంతన్ రామరాజు రైల్వే అధికారులను ప్రశ్నించారు. అయితే పై అధికారుల ఆదేశానుసారమే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ గా ఎంపికై 39కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్న క్రమంలో మూడో లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే కొత్తగా వేస్తున్న లైనుకు రెండువైపులా ఫ్లాట్ ఫారాలను నిర్మించాల్సి ఉండగా శ్రీనివాస్ టాకీస్ వైపు నిర్మించకపోవడం సరైందికాదన్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కి మూడో ఫ్లాట్ ఫారం చేరుకొని రైలెక్కడం కష్టంతో కూడుకున్న పనన్నారు. లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు పెట్టినా సమస్యలు తప్పవన్నారు. ఈవిషయాన్ని ఇలాగే వదిలేస్తే మున్ముందు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని హెచ్చరించారు. రోజూ ఐదువేల మందికిపైగా ప్రయాణీకులు, ఐదు లక్షలకు పైగా ఆదాయంతో కాజీపేట విజయవాడ జంక్షన్ల మధ్య ముఖ్య స్టేషన్ గా మహబూబాబాద్ విరాజిల్లుతోందని తెలిపారు. ఇంత రద్దీవున్న స్టేషన్లో మౌలికసదుపాయాల కల్పన పక్కాగా ఉండాల్సినా కూడా అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు పోవడంలేదని ఆరోపించారు. అదేవిధంగా ఇంతపెద్ద స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ కూడా ఇంకోటి నిర్మించాలని సూచించారు. మూడోలైన్ పూర్తయితే పార్కింగ్ ప్లేస్ పోను రాకపోకలకు ఇబ్బంది అయ్యే అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి క్లబ్ పక్కనుండి కూడా స్టేషన్ కు గేట్ నిర్మిస్తే శ్రీనివాస సెంటర్లో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుందన్నారు.గత పదేళ్ల కాలంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు నడుమ సరైన సారూప్యత లేకపోవడంతో అనుకున్న అభివృద్ధి జరగలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 56కోట్ల కేంద్ర నిధులు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇస్తే వినియోగించుకోలేని ఆశక్తత గత పాలకులదని ఎద్దేవాచేశారు. మరో ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు లాస్ట్ గేట్, సూర్య టాకీస్ దగ్గరి గేట్ ను తెరిస్తేనే ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే మానుకోట రైల్వే కష్టాలు ఎప్పుడో తీరేవన్నారు. ఈసమస్యపై ఎమ్మెల్యే మురళీ నాయక్ హైదరాబాద్ లోని రైల్వే అధికారులతో చర్చలు జరుపుతున్నారన్నారు. ఏదేమైనా రైల్వే అధికారులు వాస్తవ పరిస్థితులకనుగుణంగా ప్రతిపాదనలు పంపి అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా ఈప్రాంతంలో పీరియాడికల్ ఓవర్ హెూలింగ్ (పిఓహెచ్) నిర్మాణానికి ఎంపీ ఎమ్మెల్యేలు తీవ్రంగా కృషిచేస్తున్నానన్నారని తెలిపారు. దీనిద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సాయికిరణ్ నేత, జక్క శంతన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 22:** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో ఏసి రెడ్డి కాలనీకి చెందిన కర్నెకంటి రాజేష్ (మెకానిక్) అనారోగ్యంతో ఈ నెల 15న మృతి చెందగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య, శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మృతుడి భార్య లక్ష్మీ, కూతుళ్ళు, కుటుంబ సభ్యులు, వెంకటాచారి, భైరు భార్గవ్, బొబ్బల శ్రీనివాస్, ఎడవెల్లి సునీల్ మహాజన్, కత్తుల నరేష్ యాదవ్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, మామిండ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్, గాదేపాక రాములు, అవిరినేని సోమేశ్వర రావు, కమ్మగాని పరమేశ్వర్, ఎండీ సలీం, వీరమనేని నర్సింహారావు, మామిండ్ల సోమయ్య, గాదెపాక రాంచంద్రం, కామారపు సునీల్, వంగ అశోక్, గడపురం భాస్కర్, పసులాది ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవ జాతర ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం

### జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్.



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 22:** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో జరుగు మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై, జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిసిపి రాజమహేంద్ర నాయక్, డిపిఒ స్వరూప, ఆర్డీవో వెంకన్న , ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, దేవస్థానం ఈవో మోహన్ బాబు, సీఐ మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థులు

**మహాముత్తారం ఫిబ్రవరి22 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ ఎంపికలను నిర్వహించారు. జిల్లా సబ్ జూనియర్ విభాగంలో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు సిహెచ్ విక్రమ్, ఎస్కే సమీర్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ రవి, పిఈటి పోదేటి రాజు తెలిపారు. విద్యార్థులు ఆటల్లో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని పాఠశాల కోఆర్డినేటర్ బి.శంకర్, పీడీ షేక్, గౌస్ హైమద్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.



# యూరియా కొరత లేదు.. రైతులు అధైర్య పడొద్దు

### తొర్రూరు వ్యవసాయ అధికారి భాస్కర్



**తొర్రూరు, నవభూమి:** మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని తొర్రూరు వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియాను అందిస్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని,రబీ సీజన్ లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు.ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని తెలిపారు.రైతులు యూరియా గురించి అధైర్య పడవదని తెలిపారు.

# తెలంగాణ మోడల్ కాలేజీలో అట్టహాసంగా ఫేర్వెల్ డే కార్యక్రమం



**మహాముత్తారం ఫిబ్రవరి22 నవభూమి:** మహాముత్తారం మండలం దొబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కాలేజ్ లో శనివారం రోజున ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు, ఆట పాటలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఉన్నతాధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... విద్యార్థి జీవితం బంగారు జీవితం అని బాగా చదువుకుని ఉద్యోగాలను సాధించుకోవాలన్నారు. స్థానిక ప్రిన్సిపాల్ భూక్య రవి మాట్లాడుతూ... విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకోవాలన్నారు, ఈరోజు చదువుకున్న చదివే రేపటి మీ భవిష్యత్తు బంగారు బాటకు పునాది అవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. పుస్తకాన్ని మీరు తలదించుకొని చదివితే అదే పుస్తకం మిమ్మల్ని తలెత్తుకోని అందరికీ ఆదర్శంగా జీవించేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సరిపడ సాగునీరు అందించాలి

### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు,నవభూమి :** నీటి కొరత కారణంగా పంటల పరిస్థితిపై నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సకాలంలో సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల రెడ్డి ఆదేశించారు. ఇటీవల కాలంలో రైతులకు సాగునీరు సరఫరా చేసే విధానంపై ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడం ముఖ్యమైన పని అని ఇది వారి జీవనోపాధి కోసం అవసరం అని చెప్పారు. అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రైతుల కోసం మనం అండగా నిలవాలని అన్నారు.

# నేడు తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష

### విద్యార్థులు పరీక్ష సమయానికంటే 2 గంటల ముందే పరీక్ష హాలుకు రావాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన గురుకులాల సమన్వయ అధికారి ఎచ్.రాజేందర్




**కాటారం,ఫిబ్రవరి 22 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో 2025-2026 సంవత్సరానికి గాను 5 వ తరగతిలో ప్రవేశం కొరకు,అదే విధంగా 6 నుంచి 9 వ తరగతుల్లో బ్యాక్ లాగ్ ఖాళీల కొరకై ఆదివారం రోజున తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేసాడు. ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కాటారం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్/ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గిరిజన గురుకులాల సమన్వయ అధికారి ఎచ్.రాజేందర్ తెలిపాడు.బాలుర కళాశాల పరీక్షా కేంద్రం నందు 480 మంది విద్యార్థులు,బాలికల కళాశాల పరీక్షా కేంద్రం నందు 360 విద్యార్థులకు పరీక్ష కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, విద్యార్థులు వచ్చేటప్పుడు హాల్ టికెట్,బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్,ఆధార్ కార్డు తీసుకొని రాగలరని,కేటాయించిన పరీక్షా కేంద్రానికి ఉదయం 9 గంటల వరకే చేరుకోవాలని జిల్లా సమన్వయ అధికారి,గిరిజన గురుకుల (బాలుర) కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

# మహబూబాబాద్ డంపింగ్ యార్డ్ పరిశీలించిన అదనపు కలెక్టర్

**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 22, నవభూమి:** మహబూబాబాద్ మునిసిపాలిటీ కి చెందిన డంపింగ్ యార్డును, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు.ఈ సందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయి, రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రవీందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



